# దేవత

## సమీక్ష

వాహిని పిక్చర్సువారి తృతీయ చిత్రం "దేవత" మద్రాసులో 11 వారాలుగా అమోఘంగా నడుస్తున్నది. ఆంధ్రదేశమంతటా గూడా ఈ సెప్టంబరు 11 తేదీ విడుదల.

తెలుగు ప్రొడ్యూసర్లలో వాహినివారి స్థానం అన్నివిధాలా గణ్యంగా ఉంది. వందేమాతరం, సుమంగళి కంటేకూడా దేవత ప్రత్యేకాధిక్యాన్ని పొందింది.

ఈచిత్రంలో ఫొటోగ్రఫీకి ప్రధానస్థానమివ్వాలి. సంభాషణలు లుప్తపరచి ఫొటోగ్రఫీచేతనే కథను నడిపించారు. ఇది భావకవనంపలె ప్రేక్షకునికి ఊహల పందిర్చి ఆనందాన్ని చేకూర్చింది. కథ ఎక్కడా కుంటులేకుండా సాఫీగా నడిచింది. తక్కిన సాంకేతిక భాగాలన్నీ చిత్రంలో ఇమిడిపోయినవి.

సంగీతాన్నిగూర్చి ప్రత్యేకంగా చెప్పవలసియుంది. ఇప్పటివరకు వచ్చిన తెలుగు చిత్రాల్లో ఏ ఒకటిరెండో తప్ప తక్కినవన్నీ హిందీ, బెంగాలీ, పాటల అనుకరణంతో మునిగిపోయినవి. ఆగీతాలలో చాలాభాగం అక్కరకు, మరికొద్దిమంది నవ్యకవీశ్వరులకు తప్ప తక్కినవారెవ్వరికీ నచ్చేవికావు. మనభారతీయతా వివాహితనమేగాక ఈదేశానికి సంగీతమేలేదా అనేంతవరకు గూడా వచ్చింది మన అనుకరణ. విశ్వమోహినిలో అరెండు త్యాగరాయకీర్తనలు తెచ్చినవి లుప్తఅమూల్యము. దీనిలో వాహినివారు మన కర్నాటక సంగీతానికిచ్చిన స్థానం శ్లాఘ్యము.

ఆక్టర్లు తమతమ భాగాలను చక్కగా నిర్వర్తించారు. నాగయ్యకు ఇదివరకే ప్రత్యేక స్థానముంది-కాన వీరినిగూర్చి విశేషించి చెప్పనక్కరలేదు.

లింగమూర్తి ఇదివరకన్నాంటే మించాడు. నారాయణరావు భావకవివలెనే గుంభనంగా ఉన్నాడు. రెండుచింతల, విప్రనారాయణలో కస్తూరి శివరావు అనుగమించే వేషభాషలతో భక్తిపారవశ్యాన్ని కుప్పించాడు. మంచిపాట. కాంచనమాలకు తర్వాత ద్వితీయస్థానం కుమారికి ఇప్పించడానికి వాహినివారు పడినశ్రమ ప్రత్యక్షమే. ఆమెకూడ తనకున్న సంపదను దాచిపెట్టుకోకుండా ప్రేక్షకులముందు పెట్టింది. సూర్యకుమారి ముఖాన్ని కెమరా తీర్చిదిద్దింది. "వెండికంచాలలో వేడిబువ్వుందోయ్" అన్న గీతం బహుచక్కగా పాడింది. పార్వతీబాయి సుఖంగానుంటకపోయినా ఆమెపాడిన 'ఎన్నో నోములు నోచినగానీ' అన్న కీర్తన మంచి ఆనందాన్నిచ్చింది. రాజరత్నం ఫిగర్ దీన్లో పరవాలేదు. సందర్భోచితంగా ఈమె పాడినగీతాలు భావగర్భితంగా, మనోహరంగా, తృప్తిగా, హాయిగా నున్నవి. మంగమ్మకు విధవత్వము, శేషమాంబకు ముత్తయిదత్వము ఇందులో మార్పులు.

ఇందులో చినచిన్న లోపాలు:- నాగయ్యకు ఇమ్మన్నశాస్త్రి. సూర్యకుమారిచేత పుస్తకం రెండు మూడుసార్లు చదివించడం అనవసరమేమో? ఈమెచేత రెండు త్యాగరాయకీర్తనలు పాడించివుంటే బాగుండేది. మంగమ్మ కుటుంబంతో లక్ష్మిని రంగణ్ణికూడా రైలులో మద్రాసుకు తీసుకుపోయి, తిరుగా వార్ని ఇంటికిపంపేటప్పుడు వదిలించి పంపడం అసంభవంగా ఉంది. పిమ్మట వేణుకు వివాహం పొసక్కపోయిన తర్వాత మంగమ్మ కుటుంబమంతా పూరికి వచ్చేశారు. లక్ష్మి కళావతి మద్రాసునందు బిడ్డను పవలివదలివతర్వాత ఆబిడ్డను గంగడు ఎత్తుకొనిదాచినపోతుంటే మిద్దెమీద నీతచూచి గుర్తుపట్టి వారిని ఇంట్లోకి తోడుకొస్తుంది. ఇది మద్రాసులో జరిగినది. కాని మంగమ్మ, వేణుగోపాల్, సీత మద్రాసునుండి పూరికివెళ్లిన తర్వాత తిరుగా మద్రాసు వచ్చినట్లు కథలో ఎక్కడా కనిపించ

చదు. ఈలాంటి స్వల్పలోపాలు కొన్నిఉన్నా గమనించదగినవికావు. ప్రేక్షకుని ఆనందానికి కేమీ అడ్డురావు.

ఇందులో కవి, ఫొటోగ్రాఫరు, అన్యోన్య సహకారంతో నాటకచక్యంతో ముందుకు నడిచారు. కొన్నిచోట్ల కవియొక్క భావాలను ఫొటోగ్రాఫరు రసోద్దీపనంగా చిత్రించాడు. కొన్నిట ఫొటోగ్రాఫరును వెనక్కునెట్టి కవి ముందుకు నడిచాడు. కాపున్నే కథ, సంభాషణలు, ఫొటోగ్రఫీ, మమేకమై ప్రేక్షకులకు ఆనందాన్నిచ్చినవి.

ఈలాంటి ఉత్తమచిత్రాలను ప్రసాదించిన వాహిని పిక్చర్సువారికి మాఅభినందనాలు.

—

## స్టుడియో వార్తలు.

### చంద్రహాస

అక్టోబరు 10 తేదిని వాణీవారి 'చంద్రహాస' రిలీజవుతుందట.

### అపవాదు

ఇదీ గూడా అక్టోబరులోనే విడుదల ఉంటున్నారు.

### పత్నీ

సారధివారి తృతీయచిత్రం "పత్ని" అని ఇదివరకే మీరు విన్నారుగదా! ఈచిత్రానికి అంకురార్పణ రామబ్రహ్మంగారు అక్టోబరులోనే ప్రారంభిస్తారట.

### హరిమాయ

వై. వి. రావుగారు "హరిమాయ" తీయ సంకల్పించారనీ, అందుకు అవసరమైన సరంజామాన్ని సమకూరుస్తున్నారనీ వార్త. దీనికి ఆర్టుడైరెక్టరు మన శర్మగారేనట. బహుశా "వెంకటగిరి"ని ప్రధాన తారగా బుక్కు చేస్తారని రూఢిగాని పుకార్.

—



వాహినీవారి "దేవత" లో


ఆంధ్రా సిమెంటు కంపెనీవారి

దుర్గా బ్రాండ్ సిమెంటు

స్థాపితము 1920
కుష్ఠు, సుఖ, బాల్య, మొదలగు దీర్ఘవ్యాధులకు ప్రథమ చికిత్సాలయము
రెడ్డి అండ్ కో
గోపాలపురము పశ్చిమ గోదావరిజిల్లా
బ్రాంచీలు
ఏలూరు, గాంధీనగరము బెజవాడ
133, గోవిందప్ప నాయక వీధి ...... మద్రాసు

డాక్టర్ సి. ఎ. కె. చార్య
పల్ను స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.
ఆంధ్రదేశమునందు నాడిని పరీక్షించి, సాధ్యా సాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.
కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0
టవున్లో ఇంటికే వచ్చుటకు 2-0-0
గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

స్కూలు
పుస్తకాలు
హైస్కూళ్లకు - ఎలిమెంటరీ స్కూళ్లకు - అన్ని స్కూళ్లకు ప్రతిపుస్తకం ఇక్కడ దొరకుతుంది. ధరలు తక్కువ. ఉపాధ్యాయులకు కమీషన్ లిబరల్ గా యివ్వబడును—
జయప్రభాత్ కంపెనీ,
బుక్ సెల్లర్సు,
(పొత్తూరు లక్ష్మయ్య అంగటిప్రక్క)
బజారు — నెల్లూరు.

నమ్మకమైన
నగల దుకాణం
నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్తరకాలు. వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?
★
గుండాల వెంకట
సుబ్బారెడ్డి & సన్సు
చిన్నబజారు :: నెల్లూరు.

500 WELCOME BEEDIES 500
K. M. DEVARAJULU GRAMANI
BEEDI FACTORY, NELLORE
ఒకసారి "వెల్ కమ్" బీడీ త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు—

పక్షవాతమునకు-
ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.
వారం మందు 5—0—0
డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

# కళ్ళపు

ఆకలిబాధచే మరణము

ప్రభుత్వప్రకటన ఖండన

ఎమ్మిగనూరులో గోసాయి గుడివద్ద నొక స్త్రీ ఆకలిబాధ వలన చనిపోయెనని ఆం॥ రా॥ రై॥ కార్యదర్శిగారు ప్రకటన గావించుటయును, గవర్నమెంటువారా ప్రకటనను ఖండించుచూ సదరు స్త్రీ మశేరియావల్ల చనిపోయెననియూ జవాబు చెప్పిరి. బాలిరెడ్డిగారు గవర్నమెంటు రిపోర్టును ఖండించుచూ, అనేక నిదర్శనములతో మఱొక ప్రకటనగావించిరి.

సదరు మరణవిషయం కలెక్టరు స్వయంగా విచారించ లేదనీ, తాసిల్దారులు సత్యమునొప్పుకుంచారనీ, 6 మైళ్లు 4 దివాలేల నడువవలసి వచ్చెననీ. ఆమె తనకూతురివద్దకు పోలేదనీ, గ్రామము వదలిన అనేకులలో ఆమె ఒకటి అనీ, వ్రాసిరి. బులాహుసేనాను రిజిస్టర్ డాక్టరు పరీక్షించి ఆమె ఆకలిబాధతప్ప మరేమిజబ్బు లేదని చెప్పెనట. ఆమె ఆహారఖర్చులకుగా నొక సాహుకారు ద్రవ్యమిచ్చెదనని వాగ్దానము చేయుటయు, మరునాడామె చనిపోవుటయు, మరణ రిజిస్టరులో మరణము ఆకలిచేతనని వ్రాయుటయు జరిగినది.

దీనిఫలితంగా వెంటనే రు 3000-0-0 లు ధనం పోగుచేసి అన్నదానము చేయుటయూ, వేలకొలది ప్రజలు తిండిలేకకుపనులకొరకుతిరుగుచున్నవి విపత్తులిట్లుండగా ప్రభుత్వమువారు మనమునకెరి వెంటనే క్షామనివారకపు పనులు కల్పించుటకు బదులు యదార్థప్రకటనలను ఖండించుట చిత్రముగా వుంది అనిరి.

*

ప॥ గోదావరి జిల్లాకలెక్టరు కె. సి. పాల్ గారు చింతలపూడి క్యాంపు మకాంచేసినపుడు కైకలూరులు కలెక్టరుగారిని సందర్శించిరి. 1500 మంది స్త్రీలు పురుషులు చేరిరి. క్షామపరిస్థితులు నివేదించిరి. కలెక్టరువారు క్షామము వచ్చినఎడల ప్రజలకు బాధలు పెట్టమనియు, తగుమైన వసతులు కల్పింతుమనియు తెలిపిరి.

★

దత్తమండలములు పూర్తిగా సంచారముచేసి వచ్చిన రా॥ రై॥ సంఘ కార్యదర్శి మారిటోరియం వెంటనే గవర్నమెంటువారు ప్రకటించాలి అంటూ ఈ సూచనలను చేశారు:

"మారిటోరియం" వెంటనే ప్రకటించాలి, కరువు ముగిసిన తరువాత 3 సం॥ల వరకు దాన్ని అమలులో ఉంచాలి. కోర్టు డిక్రీలన్నీ ఆపివెయ్యాలి. ప్రజలపై ఉన్న ఎరువుదిబ్బలు, బండి తోపులు, న్యూసెన్సుకేసులు, రద్దు చెయ్యాలి. భూమిశిస్తులను పూర్తిగా మాఫీచెయ్యాలి. శివాయి జమ పెనాల్టీలు రద్దుచెయ్యాలి.

---

## నాయుడుపేట ఎలెక్షన్

పంచాయతీబోర్డుకు 5 గురిని ఎన్నుకోవాలి. ఎలెక్షనుకు 15 నిముషాలముందు దండోరా వేశారు. ఏమిటండి ఇది!!

—పి. వి.

---


# సత్య ప్రకటన

## ఆశాజీవనము - ఆనందమయజీవనము

బలము × యవ్వనము × ఉద్రేకం

మీకు
బద్ధకం పోవాలి
నీరసం పోవాలి
నిరాశ పోవాలి
కండరములు పెరగాలి
ఆకలి వేయాలి
జీర్ణశక్తి కలగాలి
రక్తవృద్ధి కావాలి
యౌవనం రావాలి
ఉత్సాహం కలగాలి
జీవితానందానికి
మార్గం ఏర్పడాలి

మీకు యిరువైనాలుగు గంటలలో యేనుగశక్తి వస్తుందనిగాని, అరచేతిలో ప్రపంచానందాన్ని అంతనీ పెట్టగలమనిగాని అనం. కాని, మానవునకు సహజంగా వుండవలసిన బలం, యౌవనం, ఉత్సాహం మీరు పొందడానికీ, హాయిగా సుఖజీవనం గడుపడానికీ అవకాశం వుందని మాత్రం చెప్పగలం.

### — శక్తిమయి —

శుద్ధిచేయబడిన, పుష్టినిచ్చి, రక్తవృద్ధిచేయగల - మున్నై ప్రసిద్ధ ఓషధుల శాస్త్రీయ మిశ్రమమైన యీ ఔషధరాజము, మీకు మంచి బలాన్ని, రక్త వీర్యవృద్ధిని, ప్రసాదిస్తుంది. దానితో మీలో ఉత్సాహము, తేజస్సు, నిండుకళ, వాటిఅంతట అవే ప్రస్ఫుటమౌతవి.

శక్తిమయి ఒకమారు వాడిచూడండి. దాని సుగుణోపయోగములు మీకే తెలియగలవు.

శక్తిమయి 20 రోజుల వాడుకకు — రు. 3—0—0 లు.

[ పోస్టేజి ప్రత్యేకం ]

ఈ రోజునే ఆర్డరు ఇచ్చి చూడండి

సూరజ్ ఫార్మసీ, :: వాచర్ మార్కెట్ - మద్రాసు.


---



"విజ్ఞాన సాధక పద సమస్య" నెం 19
ఉపరి బహుమతులు 1, 2, 3, 4,
తప్పులుగల చదరములకు యోగ్యతా పారితోషికము

**ప్రథమ బహుమానము**
నెల 1 కి రు 60 చొప్పున 12 నెలలవరకు లేక రు 600 రొఖ్ఖం + 100 లకు సురాజ్ మల్పువారిపై బరాతము

**రెండవ బహుమానము రు 400|-**
15-9-41 తేదీగల 'హారతి' లోని చదరములే ఉపయోగించవలెను. ఇంకా కావలసివుంటే 0-2-3 పోస్టు బిళ్లలు పంపవలెను.

ప్రవేశరుసుము చదరము 1 కి 0-8-0 కాని, రెండు చదరములు పంపిన ప్రతి పోటీదారు ఒక చదరము ఉచితముగ పంపవచ్చును

**ఆధారములు (అడ్డము)**

1. ఈ రోజులలో యిది లేనివో సెగ్గుట కష్టమే.
7. స్తోత్రము.
8. అతిరాభ్యాసము చేసిన బాలుడు తన దీనిని చక్కగ వుపయోగించ జాలడు.
10. అలవాటుపడిన పేరస్థుని-సామాన్యముగ సులభముకాదు
12. ఆమరుల తల్లి.
13. మేధస్సు.
16. వీధిగాయకుల-సున్నితహృదయుల కదిలించకపోదు.
17. "నగ" తల్లక్రిందు.
18. "వలయిరము" తిల్లక్రిందు.
21. ఇది కల్గినచో యెట్టి వ్యక్తికి మనస్థిమిత ముండదు.
22. అందకత్తెనుకనినచో తుంటరులిట్లుప్రవర్తించజాలెదరు.
28. కోపము.
29. చూచి కొందరు సహించజాలరు.
30. గ్రంథి.



చదరము అందవలసిన తేదీ 25-9-41

**ఆధారములు (నిలువు)**

1. కన్నును మెరసించును.
2. పూర్వము.
3. "మెప్పించు" తల్లక్రిందు.
4. చిన్నవిషయములు-లోనాల సంగతులు తెలిసికొనుట [కవకాశముండును.
5. స్త్రీ.
6. ధనము చేసినప్పుడు ఆ గ మ ట సామాన్యముగ సులభముకాదు.
9. ఆనేకుల ఉద్యోగభంగమునకు కారణమైనది.
11. "పమును" కలహార గంప.
14. స్వాధీన పరచుకొనుట ఒక్కొక్కప్పుడు సాధ్యము [కాదు.
15. తల్లి.
17. ఇట్టి వ్యక్తికి యీ రోజులలో గౌరవ మెక్కువ
19. మోసము. [కాదేమో!
20. మనస్థిమితము లేకుండజేయును.
21. తమ కష్టమునకు ఫలితముగా ఎందరిది పొందలేదు!
23. కరుణ.
24. గరుత్మంతుడు.
25. కోతి.
26. సిరా.
27. జాడ.

అడ్రసు:—"విజ్ఞాన సాధక పద సమస్య" నెం. 19, "హారతి" కార్యాలయం, 2/224, రాయపేట హైరోడ్డు, మద్రాసు.

## నెల్లూరు జి॥ రైతుమహాసభ

### స్కూలులో జరుపకూడదని ప్రభుత్వం అడ్డుపెట్టుట

పై మహాసభ జరిపేదు బోర్డు స్కూలులో జరిపేట్లు నిశ్చయించుకున్నారు. ఆ ప్రకారం జిల్లాబోర్డు ప్రెసిడెంటును కోరగా వారు అనుమతి ఇచ్చారు. కాని విద్యాశాఖా డైరక్టరు రైతుసభకు రాజకీయ సంబంధం ఉండిగాన స్కూలులో జరుపుకోకూడదని ప్రెసిడెంటు అనుమతిని రద్దుచేశాడు. చూచారా! యీలావున్నది మన కిచ్చిన స్థానిక పరిపాలనా స్వతంత్రత?

ఈశ్వరానుగ్రహ ముండాలెగాని శేషోవంతి మైన సూర్యకిరణాలను చింపి చేటలతో అడ్డగించ వలెంపాస్యమా. — — —పి. వి.

## రాపూరు కౌలుగూడా కంచెర్ల శెట్టికేనా?

గూడూరు కంట్రాక్టుదారు కంచెర్ల నృసింహా శెట్టిగారు ఆ తా లూ కా కౌ లు లే గా క రాపూరు తాలూకాలోగూడా కాలుపెట్టి ఆ తాలూకావారి నోట మట్టిగొట్టుచున్నారు. అదెట్లా చేస్తేనా? గతసంవత్సరం తీసుకున్న కౌలుకే అతి గతి లేకవుండేటి ఈ సంవత్సరం కౌలుగూడా వారికే యిస్తారట. రాపూరు తాలూకా అన్నివిధాలా నికృష్టపు తాలూకా. ఆస్తి ఆ తాలూకాది, అనుభవం ఇతరులది. కోట్ల కొలది మైకా ఆ తాలూకాదైనా కూలిపాటువద్ద మరేమి వారికి సంక్రమించడంలేదు. ఈలాటిపాడి కంట్రాక్టులైనా ఆ తాలూకావారికి దక్కనీయ కూడదా? —ఒక దిక్కు మొగము.

## మోసపు వ్యాక్సినేషన్ కేసు

నెల్లూరు వ్యాక్సినేటరు పి. శేషారెడ్డిగారికి బదులు తానే వ్యాక్సినేటరుగా వ్యవహరించి గూడూరు మోపూరులో 32 కేసులు, మొగళ్లపాళెంలో 28 కేసులు, ఉప్పుటూరులో 33 కేసులు వ్యాక్సినేషన్ చేశాడని, ఇంటికివచ్చి వ్యాక్సినేషన్ చేయుటకు రు 1 వసూలుచేసి రశీదు ఇవ్వలేదని మున్నగు నేరాలకుగాను కె. యల్. నరసింహంగారిని రూరల్ పోలీసు తే 13 ది అరెష్టు చేసి పీనల్ కోడ్ 170-420 సెక్షన్ల క్రింద కేసు పెట్టారు. ముద్దాయిని బెయిలుమీదవిడుదల చేశారు.

— — —మా. వి.

## ఎస్టేటుల్యాండుఆక్టు, తెలుగు,

ఇప్పటివరకు కాబడిన అన్ని సవరణలు, రూల్సు, అపీలు తీర్పులు, చేర్చి తయారుకాబడినది. వెల రు 1-8-0 లు అడ్వాన్సుకోటె 0-6-0 లు పోస్టేజి పంపవలెను.


ఇదివరలో ఆక్టుమాత్రం తెప్పించుకున్నవారి కొరకు, రూల్సు, అపీలు తీర్పులుమాత్రం వేరుగా బుక్కు తయారుకాబడినది.

పోస్టేజిసహా రు 0—12—0 లు.

మేనేజరు:—

ఆంధ్ర లా జర్నలుఆఫీసు,

నెల్లూరు.




Printer Publisher and Editor; N. V. RAMANAIDU, Zamin RyotPower Press, 168 Danduvari St, Nellore.